# పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

**ఏఐఎఫ్టీయునాయకులు చంద్రగిరి శంకర్ డిమాండ్.**

**ఏప్రిల్ 22 భూపాలపల్లి (వుదయం ప్రతినిధి):**



సింగరేణిలో ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ తక్షణమే నిలిపివేయాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా చేయడం ద్వారా కోడ్ ఆఫ్ డిసిప్లేన్, మరియు కార్మికులు మేనేజ్మెంట్తో చెప్పుకునే బాధలు లేకుండా హరించిపోతున్నవి ఈ యొక్క నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక చట్టాలకు అనుకూలంగా లేవు కాబట్టి, కేరళ, బెంగాల్, కర్ణాటక రాష్ట్రాలలో మోడీ ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకున్నాయి, ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది. జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి మేనేజ్మెంట్ తో తొత్తులుగా మారి వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్నారు, కాబట్టి కార్మిక వర్గం జాతీయ కార్మిక సంఘాల పట్ల జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఆసన్నమైనది. కార్మికులకు సంబంధించిన సొంతింటి పథకం, మారుపేరుల మార్పిడి, పెండింగ్లో ఉన్న సమస్యలు నూతన గనుల ఏర్పాట్లకు, అలాగే మెడికల్ బోర్డు నిర్వహించాలి. సింగరేణిలో కాంట్రాక్టు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కొల్ ఇండియాలో చెల్లించే విధంగా కాంట్రాక్టు కార్మికులకు ఒకటవ కేటగిరి వేతనం చెల్లించాలి మరియు రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్ పెరిగిన ధరలకు అనుకూలంగా ఇవ్వాలి, ఈ విధంగా అధికారులకు సి పి ఆర్ ఎం ఎస్25 లక్షలు రూపాయలు చెల్లించిన విధంగా 2017 లో చెల్లించిన మాదిరిగా సిపిఆర్ఎంఎస్ కార్మికులకుసి కూడా 25 లక్షల రూపాయలు చెల్లించాలి అలాగే రిటైర్డ్ అయిన కార్మికులకు హెల్త్ కార్డులు 25 లక్షలు పెంచాలని, 11వ వేతన ఒప్పందం కాలపరిమితి మూయనుందున 12వ వేతన ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి, నాలుగు లేబర్ కోడ్ లను కేరళ, బెంగాల్, కర్ణాటక, రాష్ట్రాలలో తిరస్కరించడం జరిగినది. అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా నాలుగు లేబర్ కోడ్ లాను వెంటనే ఉపసంహరించుకోవాలి. ఈ నాలుగు లేబర్ కోడ్ లు కార్మికులకు అనుకూలంగా లేవు కనీసం స్వేచ్ఛ హక్కు కూడా హరించి వేసే విధంగా ఉన్నాయి. మరియు సింగరేణిలో సెక్యూరిటీ గాడుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను తొలగించడం సింగరేణి మేనేజ్మెంట్ నీతిమాలిన తనానికి నిదర్శనం. ఇప్పటికైనా తొలగించిన సెక్యూరిటీ గార్డులను తక్షణమే డ్యూటీలోకి తీసుకోవాలి. లేనిపక్షంలో కలిసొచ్చే కార్మికుల సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున సింగరేణి భవన్ ముట్టడి కార్యక్రమం చేపడుతామని ఏఐఎఫ్టియు నాయకులు చంద్రగిరి శంకర్ తెలియజేశారు.

# భూమిని కాపాడుకోవాలి

**క్రషర్ల విధ్వంసంపై న్యాయపోరాటం చేయాలి**
**సహజ వనరుల పరిరక్షణ వేదిక**
**పత్తిపాక శివారులో మొక్కలు నాటి భూమి దినోత్సవాన్ని జరుపుకున్న ప్రకృతి ప్రేమికులు**

**శాయంపేట, ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :**



ఒకవైపు భూతాపం పెరుగుతుంటే.. మరోవైపు మనిషి స్వార్థం పచ్చని ప్రకృతిని, పురాతన గుట్టలను మింగేస్తోంది. ప్రపంచ భూమి దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక శివారులో సహజ వనరుల పరిరక్షణ వేదిక ప్రతినిధి, రైతు పల్లెబోయిన సుధాకర్ పొలంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్, సహజ వనరుల పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రాజేందర్ దామెర (దారా) ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక గుట్టల విధ్వంసంపై ప్రతి ఒక్కరూ స్పందించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. స్థానిక క్రషర్ల వల్ల జరుగుతున్న నష్టాన్ని ఎండగట్టారు. సుధాకర్ పొలం పరిసరాల్లో ఉన్న ఒక భారీ గుట్ట ఇప్పటికే స్టోన్ క్రషర్ల ధాటికి కనుమరుగైపోవడంపై వారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం లాభాపేక్షతో ప్రకృతి సంపదను కొల్లగొడుతూ, పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం మరో గుట్టను కూడా క్రషర్ల పాలు చేసేందుకు సన్నాహాలు జరుగుతుండటంపై పర్యావరణ ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. "గుట్టలు పర్యావరణానికి రక్షణ కవచాలని, క్రషర్ల పేరుతో వాటిని నామరూపాలు లేకుండా చేయడం రాబోయే తరాలకు మనం చేసే ద్రోహమని అన్నారు. పచ్చని చెట్లు నాటడం ఎంత ముఖ్యమో, ఉన్న ప్రకృతి సంపదను కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించబడుతున్న స్టోన్ క్రషర్ పై విచారణ జరుపాలని, మరో గుట్ట విధ్వంసానికి జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. గుట్టల విధ్వంసానికి వ్యతిరేకంగా, ప్రకృతికి ప్రాణం పోసేలా సుధాకర్ తన పొలంలో మొక్కలు నాటి భూమి దినోత్సవానికి అర్థం చేకూర్చారని రాజేందర్ అన్నారు. "చెట్లు నాటండి భూమిని రక్షించండి" అనే నినాదంతో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రకృతి ప్రేమికులు పాల్గొని, తమ పరిసరాల్లోని సహజ వనరులను కాపాడుకుంటామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన సుధాకర్, అన్నెబోయిన రాజారాం, మొగ్గం సుమన్, కొంగర విజయ్ ప్రకాశ్, పరమాండ్ల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**హిందువుల ఐక్యతను చాటుదాం.**

**పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**



పరకాల పట్టణంలో ఈనెల 28వ తేదీ మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో (పశువుల సంత) నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమితి ఉపాధ్యక్షుడు మాదుగుల పాపిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరుకావాలని శ్రీ గందే వెంకటేశ్వర్లు మాజీ శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మన్ను హిందూ సమ్మేళనం శాలువాతో సత్కరించి కరపత్రమును అందజేస్తూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరచడం ద్వారా దేశాన్ని తిరిగి విశ్వగురువుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కోవాలంటే హిందువుల ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. హిందూ సమాజంలో గౌరవం, సేవాభావం, సంస్కృతి పరిరక్షణ వంటి విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహత్తర కార్యక్రమంలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన విప్లవకారుడు లెనిన్

**దోపిడీ నివారణకు ప్రత్యామ్నాయం మార్క్సిజమే. పెద్దారపు రమేష్**

**వరంగల్ ఏప్రిల్ 22: వుదయం ప్రతినిధి.**




ప్రపంచ చరిత్రను మలుపు తిప్పిన మహా విప్లవకారుడు లెనిన్ అని, మార్క్సిజాన్ని కాలానుగుణంగా అన్వయించి ఆచరణలో నిరూపించిన గొప్ప మార్క్సిస్టు యోధుడు ఆయనేనని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. దోపిడీ, అసమానతలకు ప్రత్యామ్నాయంగా మార్క్సిజాన్ని ఆచరించాల్సిన అవసరం ఉందని, ఇందుకు కార్యకర్తలు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. రష్యన్ విప్లవకారుడు కామ్రేడ్ వ్లాదిమీర్ లెనిన్ 156వ జయంతి సందర్భంగా వరంగల్లోని ఓంకార్ భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, రష్యాలో బోల్షివిక్ పార్టీని స్థాపించి జార్ చక్రవర్తుల నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా పోరాడి, రష్యన్ రెవల్యూషన్ ద్వారా కమ్యూనిస్టు వ్యవస్థను ఆచరణలోకి తీసుకువచ్చిన నాయకుడు లెనిన్ అని చెప్పారు. లెనిన్ చూపిన మార్గంలోనే చైనా, క్యూబా, కొరియా, వియత్నాం వంటి దేశాలు సోషలిస్టు విధానాలను అనుసరించాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడిదారీ దోపిడి పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసి, సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, స్థానిక నాయకులు రవి, రాజు, వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ పథకం

**డిప్యూటీ కమిషనర్ ప్రసన్న కుమారి, సువర్ణ సురేష్**

**వరంగల్ ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ పథకం గృహలక్ష్మి పేరుతో ఇల్లు లేని పేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేరుస్తుందని ఆ క్రమంలో ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులందరూ పండగలాగా గృహప్రవేశ కార్యక్రమాలు చేపడుతున్నారని జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న కుమారి స్థానిక 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, హౌసింగ్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమాలు ఈనెల 20 నుంచి 26 వరకు చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు 37వ డివిజన్లోని ముదిరాజ్ కాలనీలో గంగరబోయిన విజయ్ ఆటో డ్రైవర్ నూతన గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రతిభ ఏ ఇ లు హారిక రెడ్డి, తేజస్విని ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు బోయిన దూడయా సంగారబోయిన చందర్, బెడద వీరన్న మిడుదల రాణి మాదాసి మధు, శంభుని గుడి చైర్మన్ బంగారు శ్రీనివాస్, కలకొట్ల కుమార్, అభిషేక్ సంతోష్ లతోపాటు లబ్ధిదారులు వారి కుటుంబం మరియు బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వాళ్ళని ఆదుకుందాం చేతనైన సాయం చేద్దాం

**మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బెజ్జంకి పూర్ణ చారి.**

**పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**



నడి కూడా మండలం పులిగిల్ల గ్రామంలో పద్మశాలి కుల బంధువు డైనటువంటి కాంబత్తుల సాంబయ్య అనే వ్యక్తి ఇటీవల అనారోగ్య కారణంతో అకాల మరణం చెందడం జరిగింది. ఆ విషయం తెలుసుకుని, పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి వాళ్ళ ఇంటికి వెళ్లి అకాల మరణం చెందిన సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక పరిస్థితి బాగోలేని కారణంగా వారికి 50 కిలోల బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపదలో ఉన్నారు అని తెలిస్తే ఆదుకోవడం మానవత్వం అని కష్టాల్లో ఉన్న వాళ్ళకి మనం ఉన్నాము అన్న భరోసా కలిగే విధంగా వారికి చేయూతనందిస్తే వారి ముఖాల్లో కలిగే ఆనందం అంతా ఇంతా కాదని బాధల్లో ఉన్న వారికి భరోసా కల్పిస్తే ఆ ఆనందమే వేరని ప్రతి ఒక్కరూ కష్టాల్లో ఉన్న వారికి తోచిన సాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య కుటుంబ సభ్యులు మరియు,నడికూడ మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు సుధీర్, మండల కార్యవర్గ సభ్యులు జాల ఇంద్రసేన రెడ్డి, వెల్దండి శ్రీనివాస్, బోజ కిషోర్ రెడ్డి, సల్పలా సురేష్, దయ్యాల లింగమూర్తి, కొండ శ్రవణ్, 25వ బూత్ అధ్యక్షులు చెన్న రాజకుమార్, వెంగల రవితేజ మరియు పరకాల పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, సవేరా హోటల్ యజమాని హాజిమియా, పద్మశాలి కుల బంధువులు దాసరి రమేష్, వావిలాల రవీందర్,క్యాతం రమేష్, తదితరులు పాల్గొన్నారు,,

# మున్సిపాలిటీ కార్మికుల సంఘం అధ్యక్షుడిగా ప్రమోద్ కుమార్

**పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**



సిఐటియు జిల్లా నాయకులు తలారి ఉప్పలయ్య, బోట్ల చక్రపాణి అధ్యక్షతన, పరకాల మున్సిపాలిటీ కార్మికుల కమిటీ అధ్యక్షుడుగా మడికొండ ప్రమోద్ కుమార్ ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ప్రతినిత్యం కార్మికుల కోసం కష్టపడుతూనే ఉంటుంది. కార్మికుల హక్కుల కోసం వాటి సాధన కోసం అనునిత్యం అండగా ఉంటూ పరకాల మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడిగా అనునిత్యం అందుబాటులో ఉంటూతెలిపారు.

**మున్సిపాలిటీ కార్మికుల నూతన కమిటీ..**

అధ్యక్షుడు: మడికొండ ప్రమోద్ కుమార్ ఉపాధ్యక్షుడు: బొచ్చు ఐలయ్య,కార్యదర్శి: చెరుకు నాగరాజు,కోశాధికారి: మడికొండ వసంత వర్కింగ్ ప్రెసిడెంట్: గుర్రం సరోజన, ఉపాధ్యక్షులు: కోకిల సుమన్ , మంద మహేష్, దుప్పటి తిరుమల,సలహాదారులు: పసుల సారయ్య , మడికొండ సుధాకర్,ఒంటేరు సరోజన సహాయక కార్యదర్శి:సుదమల్ల సతీష్ , సాంబరాజు కార్యవర్గ సభ్యులు: బొచ్చు సుశీల , బొచ్చు సురేష్ గారు, ఎర్ర సదయ్య , చిలువేరు శుభకల , బుస రవి, ఇనుగాల తిరుపతి , ఒంటేరు ప్రకాష్ దీనికి సహకరించిన అందరు మున్సిపాలిటీ కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



**తొర్రూరు ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని వెలికట్ట,చర్లపాలెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయా గ్రామాల సర్పంచ్ లు ధర్మారపు మహేందర్, బందు శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని,వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం చర్లపాలెంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పెద్ద మంగ్య తండా, భోజ్య తండా సర్పంచ్లు జాటోత్ రాంలాల్, మాలోత్ మౌనిక సంతోష్, నాయకులు జాటోత్ రవి నాయక్, నరేందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి,దీకొండ శ్రీనివాస్,

నాగిరెడ్డి, చిట్టిమల్ల మహేష్,దర్గయ్య,మల్లయ్య, ధర్మారపు శీను, యాకన్న,ప్రకాష్ సుధాకర్ రెడ్డి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ముఖ్య అతిథులుగా చైర్మన్ శ్రీ లక్ష్మి రామనంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, కౌన్సిలర్ వేముల సంధ్య సాంబయ్య.**

**వరంగల్/ నర్సంపేట ఏప్రిల్ 22(వుదయం ప్రతినిధి):**




పాకాల్ రోడ్డు, అంబేద్కర్ సెంటర్ సర్కిల్లో బుధవారం రోజున వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ సర్కిల్ సమీపంలోని పాకాల్ రోడ్డులో ఉన్న చిలువేరు చక్రపాణి జ్యువెలర్స్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ చలివేంద్రాన్ని చిలువేరు చక్రపాణి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సాయి శ్రీనివాస్, కృష్ణవేణి దంపతులు సహకారంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ పెండెం లక్ష్మీ రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, వార్డు కౌన్సిలర్ వేముల సంధ్య సాంబయ్య హాజరై చలివేంద్రాన్నిప్రారంభించారు.ఈకార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షుడు ఎంవీ కృష్ణారావు, కార్యదర్శి దాస్యం రంగనాథ స్వామి, సలహాదారులు సట్ల వీరయ్య, వేంశెట్టి శ్రీనివాసు,

ఉపాధ్యక్షుడు నాగమల్ల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా బాటసారులు మరియు సాధారణ ప్రజలకు త్రాగునీరు అందిస్తూ దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు వికాస తరంగిణి అధ్యక్షుడు ఎంవీ కృష్ణారావు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు

## టీఆర్పీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్



**భూపాలపల్లి ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టి జి ఎస్ ఆర్ టి సి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి డిపో ముందు జరుగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని కార్మికులకు పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిపో ముందు కార్మికులతో కలిసి కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ రవి పటేల్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు కీలక డిమాండ్లు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులను వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణలో 30% ఫిట్మెంట్ అమలు చేయాలని, అలాగే 2025 వేతన సవరణను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రతి నెల ప్రభుత్వం ఆర్టీసీకి ₹ 400 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని, ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ట్రేడ్ యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని, కార్మికులపై ఉన్న పనిభారం తగ్గించాలని ఆయన పేర్కొన్నారు.ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి వెంటనే ఆర్టీసీకి అందించాలని, అద్దె బస్సు డ్రైవర్లను ఆర్టీసీలో విలీనం చేయాలని, అధిక సంఖ్యలో బస్సులను పునరుద్ధరించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. కార్మికులు ఇచ్చిన సమ్మె నోటీసులో పేర్కొన్న అన్ని న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని రవి పటేల్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిస్తున్న సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, కార్మికుల న్యాయపరమైన పోరాటంలో తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రవి పటేల్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, జిల్లా కార్మిక సంఘం నాయకులు, జిల్లా ఉపాధ్యక్షుడు అనంతల సంపత్, జిల్లా కోశాధికారి జిలకర శ్రీను, జిల్లా కమిటీ సభ్యుడు వైద్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ నిరసనలు.

**నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**వరంగల్ ఏప్రిల్ 22 వుదయ ప్రతినిధి.**



నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నెక్కొండ, నర్సంపేట, నల్లబెల్లి మండలాల్లో మక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని చెప్పారు. ప్రభుత్వం మార్కుఫెడ్ ద్వారా కొనుగోళ్లకు జీవో జారీ చేయకపోవడం, సరిపడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గతంలో 42 కేంద్రాలు ఉండగా ప్రస్తుతం కేవలం 6 కేంద్రాలకే పరిమితమయ్యాయని తెలిపారు. 20 రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోవడం, రైతులకు చెల్లింపులు ఆలస్యం కావడంతో ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. మద్దతు ధర రూ.2400 ఉండగా రూ.1600-1800కే విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. గన్ని సంచుల కొరతతో రైతులు ఎండలో అవస్థలు పడుతున్నారని, 70వేలఎకరాల్లో సాగు చేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు. కొనుగోలు కేంద్రాలు పెంచి మద్దతు ధరకు మక్కజొన్న కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా నిరసనలు, ధర్నాలు కొనసాగిస్తామని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించాలి



**మార్కెట్ వైస్ చైర్మన్, సర్పంచులు**

**రాయపర్తి ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి) :**

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి సర్పంచులు గారే సంహేద్ర బిక్షపతి రాయిని యాకన్న శిల్ప నరేష్, గుజ సుధాకర్ సూచించారు.బుధవారం మండలంలోని రాయపర్తి కొండూరు జయరాంతండా కేశవాపురం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార సంఘం అధికారి నీరజ, అధికారి కిరణనాయక్, సర్పంచ్లతో సరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు లేదా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయించి మోసపోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం ధాన్యాన్ని నాణ్యతను బట్టి గరిష్టంగా 2389 కనిష్టంగా 2369 ల మద్దతు ధరను చెల్లిస్తుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు, సీఈఓలు సోమిరెడ్డి, యాదగిరి, ఏ ఈ ఓ లు రైతులు పాల్గొన్నారు.

# జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు



**వరంగల్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి):**

నర్సంపేట పట్టణంలో ఎండాకాలం తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు మరియు సాధారణ ప్రజలకు త్రాగునీటి కొరత ఏర్పడకుండా జనతా ట్రస్ట్ ముందడుగు వేసింది. పట్టణంలోని అంగడి సెంటర్ మరియు వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, శ్రీరామ్ కిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పుట్టపాక రవి, దొడ్డ రవీందర్, శ్రీరాం కిరణ్, గండు నవీన్,శీలం సత్యనారాయణ, గూడూరు సందీప్, తనుగుల అంబేద్కర్, దుంకదువ్వ రంజిత్, కొంకిస విఘ్నేష్, శీలం భానుప్రసాద్, పెంతల శ్రీకాంత్ రెడ్డి, అబ్బరబోయిన రాజు, సూత్రపు సరిత, గుర్రపు నరేష్, ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, బోయిని సుధాకర్, తిమ్మాపురం శివ, సామల ప్రవీణ్, తప్పెట్ల సతీష్, గోస్కుల సందీప్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించడంలో జనతా ట్రస్ట్ ఎప్పటికప్పుడు ముందుంటుందని నిర్వాహకులు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు, ఏఐఎఫ్ టి యు**

**వరంగల్ స్టాఫర్ ఏప్రిల్ 21 ( వుదయం):**



ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ఏఐఎఫ్టీయూ (న్యూ) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం మద్దతు ప్రకటించింది. కార్మికులు ముందుగానే సమ్మె నోటీసు ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదని విమర్శించింది. వెంటనే ఆర్టీసీని ప్రభుత్వ రంగ సంస్థగా ప్రకటించి విలీనం పూర్తి చేయాలని, వేతన సవరణ బకాయిలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని, యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. కార్మికుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించడంతో పాటు ఆస్తుల ప్రైవేటీకరణను ఆపాలని కోరింది. సమ్మె కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం త్వరగా పరిష్కారం చూపాలని, కార్మిక సంఘాలు కూడా చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించింది.

# జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో హెడ్మాస్టర్ వెంగల మురళి పదవీ విరమణ

**ధర్మసాగర్ ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి )**



ఈరోజు విద్యాశాఖలో వివిధ స్థాయిలలో విశిష్ట సేవలు అందించిన అనంతరం సూపర్యాన్యుయేషన్ సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, మండల విద్యాధికారి డా. బి. రామ్ధన్, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హసన్పర్తి ప్రధానోపాధ్యాయురాలు సుమాదేవి, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కె.బి. ధర్మ ప్రకాశ్ అతిథులుగా హాజరయ్యారు. వారు తమ ప్రసంగాల్లో మురళి తో విద్యా కార్యక్రమాల్లో కలసి పనిచేసిన అనుబంధాన్ని స్మరించుకున్నారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ధర్మసాగర్, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ ధర్మసాగర్, ప్రాథమిక పాఠశాల గర్ల్స్ మరియు బాయ్స్ ధర్మసాగర్ పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి మురళి మరియు ఆయన సహధర్మచారిణి మాధవి దేవిని ఘనంగా సన్మానించారు.సన్మాన గ్రహీత మురళి మాట్లాడుతూ, "బోధనా వృత్తి సమాజానికి సేవ చేయడానికి, మార్పు తీసుకురావడానికి ఉత్తమ మార్గం" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో వరంగల్, హనుమకొండ జిల్లాల్లోని 100 మంది అవసరమైన విద్యార్థులను దత్తత తీసుకొని, వారికి విద్యా సహాయం అందించాలనే సంకల్పాన్ని వెల్లడించారు. తన సహచరులు,

స్నేహితులు, విద్యా అభిలాషుల సహకారంతో స్థాపించిన "దీవెన" ట్రస్ట్ ద్వారా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.

